విహారయాత్రలో విషాదం

- ఛత్తీస్‌గఢ్‌లో జలపాతంలో పడి నస్పూర్ వాసి మృతి

పృథ్వీరాజ్ (ఫైల్)

సీసీసీ నస్పూర్, ఏప్రిల్ 9: ఛత్తీస్‌గఢ్ లోని అమృతధార జలపాతంలో పడి నస్పూర్‌కు చెందిన దొరిశెట్టి పృథ్వీ రాజ్(32) మృతిచెందాడు. నస్పూర్ గోదావరికాలనీ(షిర్కె) నివాసి దొరిశెట్టి పృథ్వీరాజ్ ఛత్తీస్‌గఢ్ సౌత్ ఈస్టన్ కోల్‌ఫీల్డ్‌లో అండర్ మేనేజర్‌గా పని చేస్తున్నాడు. మంగళవారం సాయంత్రం తోటి అధికారులతో కలిసి ఇక్కడి అమృత ధార జలపాతం వద్దకు పిక్నిక్ వెళ్లారు. పృథ్వీ రాజ్‌తో పాటు మరో వ్యక్తి జలపాతంలోకి దిగి గల్లంతై మృతిచెందారు. పృథ్వీరాజ్ తండ్రి శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్ఆర్ పీ-3గనిలో సపోర్ట్‌మెన్‌గా పనిచేస్తున్నాడు. తండ్రి సింగరేణిలో ఉద్యోగ రిత్యా పృథ్వి రాజ్ సీసీసీ ఆక్స్‌ఫర్డ్ పాఠశాలలో చదువుకున్నాడు. ఛత్తీస్‌గఢ్ సౌత్ ఈస్టన్ కోల్‌ఫీల్డ్‌లో అండర్ మేనేజర్‌గా ఉద్యోగం సాధించాడు. అక్కడే భార్య, పిల్లలతో ఉంటున్నాడు. పృథ్వీరాజ్‌కు కూతురు ఉండగా, ప్రస్తుతం భార్య 5 నెలల గర్భవతి, భర్త మరణం విషయం తెలియడంతో ఆమె బోరున విలపించింది. కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. పృథ్వీరాజ్ మృతదేహం ఛత్తీస్‌గఢ్ నుంచి గురువారం నస్పూర్‌కు చేరుకోనుంది.

రైలు కింద పడి యువకుడి ఆత్మహత్య

మంచిర్యాల అర్బన్, ఏప్రిల్ 9: మంచిర్యాల జిల్లా కేంద్రంలోని హమాలీవాడకు చెందిన నాగవెల్లి శివశంకర్ (35) రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నట్లు జీఆర్‌పీ ఎస్ఐ మహేందర్ తెలిపారు. బుధవారం ఆయన తెలిపిన వివరాల ప్రకారం శివశంకర్ ఎలాంటి పని చేయకుండా మద్యానికి బానిసై భార్యతో కొద్ది రోజులుగా గొడవపడుతున్నాడు. బుధవారం ఉదయం ఇంటి నుంచి బయటకు వెళ్లి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. మృతుడి భార్య జయశ్రీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

రిటైర్డ్ ఉద్యోగి ఇంట్లో చోరీ

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, ఏప్రిల్ 9 : జిల్లా కేంద్రంలోని మాతృశ్రీ డిగ్రీ కళాశాల సమీపంలో రిటైర్డ్ ఉద్యోగిని కొలిపాక వరలక్ష్మి ఇంట్లో బుధవారం చోరీ జరిగింది. బాధితుల కథనం ప్రకారం..వరలక్ష్మి మంగళవారం కెరమెరి మండలంలోని కుమార్తె వద్దకు వెళ్లింది. బుధవారం ఉదయం వరలక్ష్మి కోడలు కవిత గమనించగా ఇంటి ప్రధాన ద్వారం తలుపులు పగులగొట్టి ఉన్నాయి. వెంటనే అత్తమ్మ వరలక్ష్మికి ఫోన్ చేసి చెప్పింది. ఆమె ఇంటికి వచ్చి చూడగా ఇంట్లో వస్తువులు చిందర వందరగా ఉన్నాయి. బీరువాలో దాచిన రూ.70 వేలు కనిపించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేసింది. సీఐ బుద్దే రవీందర్ ఘటనా స్థలానికి వెళ్లి ఫింగర్ ప్రింట్, పలు ఆధారాలు సేకరించారు. కేసు నమోదు చేసిన దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

కదిలివచ్చిన యంత్రాంగం

- 'నమస్తే తెలంగాణ' కథనానికి స్పందన
- బ్రాహ్మణపల్లి గ్రామాన్ని సందర్శించిన అధికారులు

బ్రాహ్మణపల్లిలో నీటి సమస్య పరిష్కారం పై మాట్లాడుతున్న అధికారులు

కోటపల్లి, ఏప్రిల్ 9 : నక్కలపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని బ్రాహ్మణపల్లిలోగల ఎస్టీ కాలనీ వాసులు తాగునీటి కోసం తల్లడిల్లుతుండగా, బుధవారం 'నమస్తే తెలంగాణ'లో 'బ్రాహ్మణపల్లి నీటి ఎద్దడి' శీర్షికన కథనం ప్రచురితమైంది. ఇందుకు ఎంపీడీవో లక్ష్మయ్య, ఎంపీవో అక్తర్ స్పందించి గ్రామానికి చేరుకొని నీటి సమస్య గురించి తెలుసుకున్నారు. మరో రెండు రోజుల్లో ఎస్టీ కాలనీకి తాగు నీరు సరఫరా చేస్తామని తెలిపారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి మద్ది శివకృష్ణ ఉన్నారు.

పూలే జయంతిని ఘనంగా నిర్వహించాలి

కన్నెపల్లి, ఏప్రిల్ 9 : ఈ నెల 11న మహాత్మాజ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని మాలి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ కోరారు. పూలే జయంతి, వర్ధంతిని 2008 నుంచి ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని తెలిపారు.

11న ఆవుడంలో రక్తదాన శిబిరం

నెన్నెల, ఏప్రిల్ 9: ఈనెల 11న జ్యోతిరావ్ పూలే జయంతిని పురస్కరించుకొని మండలంలోని ఆవుడం గ్రామంలో రక్త దాన శిబిరం నిర్వాహకులు సిద్ధార్థ రామ్మూర్తి తెలిపారు. యువకులు ముందుకురావాలన్నారు.

నెన్నెల ఎమ్మార్వోగా మహేంద్రనాథ్

నెన్నెల, ఏప్రిల్ 9: నెన్నెల తహసీల్దార్‌గా బీ మహేంద్రనాథ్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేసిన తహసీల్దార్ భూవివాదంతో పాటు విధులు సక్రమంగా నిర్వహించడం లేదన్న కారణంతో సస్పెండ్ అయ్యారు. కలెక్టరేట్‌లో పని చేస్తున్న మహేంద్రనాథ్‌ను నెన్నెలకు బదిలీ చేశారు.

కాలనీల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

శ్రీరాంపూర్, ఏప్రిల్ 9 : శ్రీరాంపూర్ ఏరియాలోని అన్ని కాలనీల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని దొంగతనాలు నివారించాలని సీఐ వేణుచందర్ సూచించారు. బుధవారం కృష్ణాకాలనీలో ప్రజలు ఏర్పాటు చేసుకున్న 6 సీసీ కెమెరాలను సీఐ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సంతోష్, మాజీ కోఆప్షన్ సభ్యుడు నాసర్ పాల్గొన్నారు.

గిరిజనులతో ఆర్డీవో సహపంక్తి భోజనం

గిరిజనులతో కలిసి భోజనం చేస్తున్న ఆర్డీవో, అధికారులు, నాయకులు

తాండూర్, ఏప్రిల్ 9 : మండలంలోని నర్సాపుర్ గ్రామంలో అధికారులు, నాయకులు బుధవారం నూతన రేషన్‌షాప్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి బెల్లంపల్లి ఆర్డీవో హరికృష్ణ ముఖ్యఅతిథిగా హాజరై సన్న బియ్యం గిరిజనులకు పంపిణీ చేశారు. అనంతరం స్థానిక గిరిజనులతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. రేషన్‌షాపు ఏర్పాటుకు కృషి చేసిన మాజీ ఎంపీటీసీ సూరం రవీందర్‌రెడ్డిని అభినందించారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన పోషణ పక్వాడా కార్యక్రమంలో భాగంగా తహసీల్దార్ ఇమ్రాన్‌ఖాన్, సీఐ కుమారస్వామితో కలిసి చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్,ఎస్ఐ సౌజన్య, సూపర్‌వైజర్ రమాదేవి, నాయకులు పేరం శ్రీనివాస్, సూరం దామోదర్‌రెడ్డి, గిరిజన పెద్దలు, తదితరులున్నారు.

రూఫ్ ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి

సీసీసీ నస్పూర్, ఏప్రిల్ 9: భూగర్భ గనుల్లో రూఫ్ ప్రమాదాల నివారణకు అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి పకడ్బంది చర్యలు తీసుకోవాలని డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ ఎన్ నాగేశ్వర్‌రావు, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ ప్రేంకుమార్ సూచించారు. బుధవారం సీసీసీ సింగరేణి అతిథి గృహంలో బెల్లంపల్లి రీజియన్ భూగర్భ గనుల్లో రూఫ్ రక్షణ చర్యలపై సమీక్షించి పలు సూచనలు చేశారు. ఈ కార్పొరేట్ సేఫ్టీ జీఎం చింతల శ్రీనివాస్, బెల్లంపల్లి రీజియన్ సేఫ్టీ జీఎం రఘుకుమార్, శ్రీరాంపూర్ జీఎం శ్రీనివాస్, మందమర్రి జీఎం దేవేందర్, బెల్లంపల్లి జీఎం విజయ భాస్కర్‌రెడ్డి రెస్క్యూ జీఎం శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
భారత ప్రభుత్వ రంగ సంస్థ
జన్మభూమి నగర్ శాఖ
చిరునామా: బెల్లంపల్లి చౌరస్తా, మంచిర్యాల జిల్లా,
ఇ-మెయిల్: ubin0814865@unionbankofindia.bank

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)
{సెక్యూరిటీ ఇంటరెస్ట్(ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(1)}

దిగువ సంతకందారు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, జన్మభూమి నగర్ శాఖ యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడు చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో తెలిపిన మొత్తం 04-01-2025 నాటికి **రూ. 2,89,601.23 (రెండు లక్షల ఎనబై తొమ్మిది వేల ఆరు వందల ఒక్క రూపాయి ఇరవై మూడు పైసలు మాత్రమే)** మరియు దానిపై వడ్డీని తిరిగి చెల్లించవలసిందిగా **రుణగ్రహీత:** 1. **శ్రీ మండల్ తిరుమల్ రెడ్డి**, 2. **సహ-దరఖాస్తుదారు: శ్రీమతి మండల స్వరూప**, 3. **కో-ఆబ్లిగెంట్: శ్రీ ఎస్.మురళి** వారిని కోరుతూ 07-01-2025 తేదీగల డిమాండ్ నోటీసు జారీచేశారు.

రుణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడంచేత సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాల్ని వినియోగించి దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు **04 ఏప్రిల్ 2025**న స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

సదరు ఆస్తితో ఏ విధమైన లావాదేవీ జరుపరాదని మరియు సదరు ఆస్తితో జరుపు ఏవేని లావాదేవీలు 04-01-2025 నాటికి **రూ. 2,89,601.23 (రెండు లక్షల ఎనబై తొమ్మిది వేల ఆరు వందల ఒక్క రూపాయి ఇరవై మూడు పైసలు మాత్రమే)** మరియు దానిపై వడ్డీ కలిపి సదరు మొత్తం కొరకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చార్జ్‌కి లోబడి వుంటాయని ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు అందుబాటులో గల సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్(8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలకు తెలియజేయడమైనది.

స్థిరాస్తి వివరణ

మూడు అంతస్తుల ఆర్‌సిసి నివాస భవనం, ఇ.నెం. 12-252/6 కలిగిన సర్వే నెం. 249 లోని విస్తీర్ణం 423 చ.గజాలు (డాక్యుమెంట్ ప్రకారం) గౌతమినగర్, ఉషారెసిడెన్సీ ప్రక్కన, మంచిర్యాల
సరిహద్దులు: తూర్పు: మున్సిపల్ రోడ్, **పడమర:** తిరుమల్ చారి భూమి, **ఉత్తరం:** టి.భీమయ్య ఇల్లు, **దక్షిణం:** వి.రవీందర్ రెడ్డి ప్లాట్.

తేది: 04-04-2025 సం/- చీఫ్ మేనేజర్ & అధికృత అధికారి
ప్రదేశం: మంచిర్యాల యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
భారత ప్రభుత్వ రంగ సంస్థ
జన్మభూమి నగర్ శాఖ
చిరునామా: బెల్లంపల్లి చౌరస్తా, మంచిర్యాల జిల్లా,
ఇ-మెయిల్: ubin0814865@unionbankofindia.bank

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)
{సెక్యూరిటీ ఇంటరెస్ట్(ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(1)}

దిగువ సంతకందారు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, జన్మభూమి నగర్ శాఖ యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడు చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో తెలిపిన మొత్తం 04.01.2025 నాటికి **రూ. 20,47,041.85 (ఇరవై లక్షల నలబై ఏడు వేల నలబై ఒక్క రూపాయల ఎనబై ఐదు పైసలు మాత్రమే)** మరియు దానిపై వడ్డీని తిరిగి చెల్లించవలసిందిగా **రుణగ్రహీత:** 1. **శ్రీ మండల్ తిరుమల్ రెడ్డి**, 2. **సహ-దరఖాస్తుదారు: శ్రీమతి మండల స్వరూప**, 3. **కో-ఆబ్లిగెంట్: శ్రీ మండ తిరుపతి రెడ్డి** వారిని కోరుతూ 07.01.2025 తేదీగల డిమాండ్ నోటీసు జారీచేశారు.

రుణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడంచేత సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాల్ని వినియోగించి దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు **04 ఏప్రిల్ 2025**న స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

సదరు ఆస్తితో ఏ విధమైన లావాదేవీ జరుపరాదని మరియు సదరు ఆస్తితో జరుపు ఏవేని లావాదేవీలు 31.03.2025 నాటికి **రూ. 15,53,205.85 (పదిహేను లక్షల యాబై మూడు వేల రెండు వందల ఐదు రూపాయల ఎనబై ఐదు పైసలు మాత్రమే)** మరియు దానిపై వడ్డీ కలిపి సదరు మొత్తం కొరకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చార్జ్‌కి లోబడి వుంటాయని ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు అందుబాటులో గల సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్(8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలకు తెలియజేయడమైనది.

స్థిరాస్తి వివరణ

మూడు అంతస్తుల ఆర్‌సిసి నివాస భవనం, ఇ.నెం. 12-252/6 కలిగిన సర్వే నెం. 249 లోని విస్తీర్ణం 423 చ.గజాలు (డాక్యుమెంట్ ప్రకారం) గౌతమినగర్, ఉషారెసిడెన్సీ ప్రక్కన, మంచిర్యాల
సరిహద్దులు: తూర్పు: మున్సిపల్ రోడ్, **పడమర:** తిరుమల్ చారి భూమి, **ఉత్తరం:** టి.భీమయ్య ఇల్లు, **దక్షిణం:** వి.రవీందర్ రెడ్డి ప్లాట్.

తేది: 04.04.2025 సం/- చీఫ్ మేనేజర్ & అధికృత అధికారి,
ప్రదేశం: మంచిర్యాల యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

పీడీఎస్ బియ్యం పట్టివేత

కెరమెరి, ఏప్రిల్ 9: ఎలాంటి అనుమతులు లేకుండా ఆటోలో అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని పట్టుకున్నామని హెడ్ కానిస్టేబుల్ మురహరి తెలిపారు. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు బుధవారం మండలంలోని బారేమోడి రోడ్డుపై వాహనాల తనిఖీలు చేస్తుండగా ఝరి నుంచి కెరమెరి వైపు వెళ్తున్న ఆటోను తనిఖీ చేశామన్నారు. అందులో ఐదున్న క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం ఉన్నాయన్నారు. వీటికి సంబంధించిన ఎలాంటి పత్రాలు వారివద్ద లేకపోవడంతో ఆటోతో పాటు బియ్యాన్ని సీజ్ చేసి ఝరి గ్రామానికి చెందిన మెరాజ్‌ఖాన్, షేక్ మహిబూబ్, సమీర్‌ఖాన్‌లపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

స్థలం అప్పగింత

బెల్లంపల్లి, ఏప్రిల్ 9 :మండలంలోని ఆకెనపల్లిలో సబ్‌స్టేషన్ ఏర్పాటుకు గ్రామపంచాయతీ సర్వే నంబర్ 64లో 30 గుంటలను బుధవారం విద్యుత్ అధికారులకు అప్పగించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జ్యోత్స్న, రెవెన్యూ, విద్యుత్ శాఖల అధికారులు ఉన్నారు.

బస్ షెల్టర్ ప్రారంభం

వేమనపల్లి, ఏప్రిల్ 9 : నీల్వాయి, మంగెనపల్లి బస్ షెల్టర్‌ను 2009లో అప్పటి సీఆర్‌పీఎఫ్ నిధులతో నిర్మించిన బస్ షెల్టర్ శిథిలావస్థకు చేరి నిరుపయోగంగా మారింది. దీంతో నీల్వాయి ఎస్ఐ శ్యామ్‌పటేల్ బస్ షెల్టర్‌ను పునర్ నిర్మించి అందుబాటులోకి తీసుకువచ్చారు. బుధవారం బస్ షెల్టర్‌ను జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్, మాజీ జడ్పీటీసీ సంతోష్‌కుమార్ ప్రారంభించి చలివేంద్రం ఏర్పాటు చేశారు. దీంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పోరాటయోధుడు రాంజీగోండ్

- వర్ధంతి కార్యక్రమంలో ఆదివాసీ సంఘాల నాయకులు

బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడి అమరుడైన స్వాతంత్ర్యసమరయోధుడు, ఆదివాసీ వీరుడు మర్సుకోల రాంజీగోండ్ ఆదివాసుల గుండెల్లో చిరస్మరణీయుడని ఆదివాసీ సంఘాల నాయకులు, వక్తలు అన్నారు.

మర్సుకోల రాంజీగోండ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఆదివాసీ నాయకులు

కెరమెరి, ఏప్రిల్ 9: మండల కేంద్రంలో పెందోర్ శ్యాంరావు పటేల్ సేవా సమితి ఆధ్వర్యంలో రాంజీగోండ్ 165వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లులర్పించారు. ఆదివాసీల హక్కుల కోసం వీరోచితంగా పోరాడిన ఆదివాసీ తొలి ఉద్యమ వీరుడని, ఆయన పోరాటం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పెందోర్ శ్యాంరావు పటేల్ సేవా సమితి వ్యవస్థాపకుడు పెందోర్ శ్రీనివాస్, ఆదివాసీ నాయకులు కినక సక్కారాం, కుడ్మెత భీంరావ్, ఆత్రం భీంరావ్, ఆడ శ్రీనివాస్, మెస్రం వసంత్ తదితరులు పాల్గొన్నారు.

పోరాట యోధుల త్యాగాలు స్ఫూర్తిదాయకం

తిర్యాణి,ఏప్రిల్ 9: పోరాట యోధుల త్యాగాలు నేటి యువతకు స్ఫూర్తిదాయకమని ఆదివాసీ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు కోట్నాక ప్రవీణ్ కుమార్ అన్నారు. మండలకేంద్రంలోని రాంజీగోండ్ చౌరస్తాలో రాంజీగోండ్ వర్ధంతిని నిర్వహించారు. జెండా ఆవిష్కరించి, చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆదివాసులపై బ్రిటిష్, నిజాం ప్రభుత్వాల అరాచక పాలనకు వ్యతిరేకంగా ఎన్నో పోరాటాలు చేశారన్నారు. ఆయనను పట్టుకొని బ్రిటిషు ప్రభుత్వం ఏప్రిల్ 9, 1860లో ఇప్పుడున్న నిర్మల్ జిల్లాలోని వెయ్యి ఊడల మర్రి వద్ద ఉరితీశారని గుర్తు చేశారు. కుమ్రంభీం, కుమ్రం సూరు, వెడ్మ రాము, రాంజీగోండ్ పోరాటాలు, వారి ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ ఆత్రం చంద్రశేఖర్, ఆదివాసీ ఉద్యోగ సంఘాల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గెడం జనార్దన్, తుడుందెబ్బ జిల్లా ఉపాధ్యక్షుడు వెడ్మ భగవంతరావు, ప్రధాన కార్యదర్శి గెడం సుభాస్, ఆదివాసీ విద్యాసంఘం నాయకులు మర్సుకోల అశోక్ ఆయా గిరిజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

కన్నెపల్లి, ఏప్రిల్ 9 : కన్నెపల్లిలోని కుమ్రంభీం విగ్రహం వద్ద స్వాతంత్ర్య సమరయోధుడు ఆదివాసీల హక్కుల పోరాట యోధుడు రాంజీగోండు వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు కొడిపె వెంకటేశ్, చింతపురి రాములు తదితరులు పాల్గొన్నారు.

కాసిపేట, ఏప్రిల్ 9 : కాసిపేట మండలంలో తాటిగూడలో దిశ మోడల్ స్కూల్ లో మర్సుకోల రాంజీ గోండు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆదివాసీ సేన కాసిపేట మండల అధ్యక్షుడు మడావి వెంకటేశ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పెంద్రం శంకర్, మంగ రమాదేవి, బద్దుల రూప, మడావి శేఖర్, గ్రామస్తులు పాల్గొన్నారు. దేవాపూర్‌లో గల కమ్యూనిటీ హాల్‌లో ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో మర్సుకోల రాంజీ గోండు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయక్ పోడ్ సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొమ్ముల బాపు, తుడుం దెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి కనకరాజు, కుమ్రం జనార్దన్, సంద్ర భూమయ్య, రెడ్డి లక్ష్మణ్, పేంద్రం ప్రభాకర్, కుర్సింగ మహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, ఏప్రిల్ 9: జిల్లాలో ఓపెన్ 10వ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ అదనపు ఎస్పీ ప్రభాకర్ రావు, ఆసిఫాబాద్ ఆర్డీవో లోకేశ్వర్ రావుతో కలిసి పరీక్షల నిర్వహణపై జిల్లా విద్య, వైద్య-ఆరోగ్య, రవాణా, ఆర్టీసీ విద్యుత్, గ్రామీణ నీటి సరఫరా, తపాలా శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ నెల 20వ తేదీ నుంచి 26వ తేదీ వరకు జిల్లాలో జరగనున్న 10వ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరీక్షల కమిషనర్ ఉదయ్ బాబు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీతారాం, రవాణా శాఖ అధికారి రామచందర్, విద్యుత్ శాఖ అధికారి శేషరావు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎంల భద్రతకు కట్టుదిట్టమైన చర్యలు

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, ఏప్రిల్ 9: జిల్లా కేంద్రంలోని ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల భద్రత కోసం గోదాముల్లో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అన్నారు. ఈవీఎం గోదాములో రక్షణ చర్యలను పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సునీల్, నాయక్ తహసీల్దార్ శ్యామ్ లాల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఏకరూప దుస్తులు నాణ్యమైనవి అందించాలి

విద్యార్థులకు నస్పూర్, ఏప్రిల్ 9 : ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు జూన్ మొదటి వారంలోగా పాఠశాలలకు కేటాయించిన మేరకు నాణ్యమైన ఏకరూప దుస్తులు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో డీఈవో యాదయ్య, డీఆర్డీవో కిషన్, విద్యాశాఖ సమన్వయకర్త చౌదరితో కలిసి సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల కోసం ఏక రూప దుస్తులను మే నెల 20 లోగా సిద్ధం చేసేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు.

జవాబు పత్రాల మూల్యంకనం పారదర్శకంగా చేపట్టాలి

పదవ తరగతి పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకనం పారదర్శకంగా నిర్వహించాలని మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం మంచిర్యాల పట్టణంలోని కార్మెల్ కాన్వెంట్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్ష కేంద్రాల మూల్యంకన కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. మూల్యంకనం ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మూల్యంకనంలో ఉపాధ్యాయులు సిబ్బంది పారదర్శకంగా వ్యవహరించాలని, ఎలాంటి పక్షపాతం చూపకూడదని తెలిపారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా వ్యవహరించాలన్నారు. అనంతరం జిల్లా కేంద్రంలోని మంచిర్యాల ఆర్డీవో కార్యాలయాన్ని సందర్శించారు. వరంగల్, మంచిర్యాల, ఖమ్మం విజయవాడ జాతీయ రహదారి 163జీ నిర్మాణ ఎల్ భూములు కోల్పోయిన అర్హులైన ప్రతి ఒక్కరికీ పరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని ఆర్డీవో శ్రీనివాస్‌రావు కు సూచించారు.

శ్రీరాంపూర్ ఆర్కే 6గని 50 వసంతాల సంబురాలు

శ్రీరాంపూర్, ఏప్రిల్ 9 : శ్రీరాంపూర్ ఏరియా ఆర్కే 6గని ఈ ప్రాంత యువతకు ఉపాధికల్పతరువుగా నిలిచిందని జీఎం ఎం శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం ఆర్కే 6గని ఏర్పాటై 50 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గని పై మేనేజర్ తిరుపతి సంబురాలు నిర్వహించారు. కేక్ ఈ సందర్భంగా కట్ చేసి కార్మికులు, అధికారులకు పంచిపెట్టారు. ఉత్పత్తి, రక్షణలో ఆర్కే 6గని ఎన్నో రికార్డులు సాధించిందని జీఎం శ్రీనివాస్ తెలిపారు. గనిలో అత్యధిక ఉత్పత్తి సాధించిన ఉద్యోగులు, వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన ఉద్యోగులు, అధికారులను జీఎం శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమ